www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 2 అక్టోబర్ 2025
5
చిత్తూరు

పండగ వంట.. కల్తీల తంట..

- అధిక శాతం నూనె, సరుకులు నాసిరకమే..

దసరా పండగ వచ్చిందంటే ప్రతి ఇంట సందడి నెలకుంటుంది. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన కుమార్తెలు, అల్లుళ్లు బంధువులు పండుగ సెలవులకు వస్తారు. దీంతో ప్రతి కుటుంబంలో తమ స్థాయికి తగ్గట్టు పిండివంటలు చేసుకుని సంతోషంగా ఆరగిస్తారు. పండుగ సమీపించడంతో చాలామంది మార్కెట్‌కు వెళ్లి అవసరమైన సరుకులు కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు కల్తీ వస్తువులతో మార్కెట్ను నింపేస్తారు. నూనెలు, బెల్లం, మసాలా దినుసులు, నెయ్యి ప్రతిదీ కల్తీ చేసే విక్రయిస్తున్నారు. వీటితోపాటు తయారుచేసిన వంటలను తింటే అనారోగ్య సమస్యలు భారిన పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో వినియోగదారులు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కల్తీలను కనిపెట్టవచ్చునని ఆహార నిపుణులు సూచిస్తున్నారు.

ప్రజాశక్తి- పూతలపట్టు: మార్కెట్లోకి కల్తీ చేసే వాటిలో నూనె మొదటి వరుసలో ఉంటాయి హోల్సేల్ వ్యాపారులు నూనె ట్యాంకర్లను తెప్పించుకుంటున్నారు. వాటితో పాటు పత్తి గింజల నూనె, పామాయిల్ ఇతర నాశరకం నూనెలో కలిపి ఆకర్షనీయమైన ప్యాకింగ్ చేసి మార్కెట్లోకి వదులుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రతినెలా సుమారు 8 వేల టన్నుల నూనె విక్రయాలు జరుగుతున్నాయి. ఇందులో కల్తీ నూనెలే 2 వేల టన్నుల విక్రయాలు జరుగుతున్నట్టు అంచనా.. 70శాతం పైగా హోటల్లో నాణ్యమైన నూనె వాడటం లేదు.

తింటే వికారం...

రోజువారి వంటల్లో తప్పనిసరిగా వాడే పదార్థాల్లో కారంపొడి ముఖ్యమైనది. రకరకాల పదార్థాలు రసాయనాలు కలిపి నకిలీ కారంపొడులు తయారు చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కల్తీ కారంపొడిని వివిధ రకాల బ్రాండ్లతో విక్రయిస్తున్నారు. నాణ్యమైన కారం కిలో రూ.250 నుంచి రూ.300లు ధర పలుకుతుంది. నాసిరకం కారం మాత్రం కిలో రూ.150 నుంచి 200లోపే విక్రయిస్తున్నారు. దీంతో హోటల్లో, టిఫిన్ సెంటర్లలో దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు. కిరాణా దుకాణాల్లో సైతం ఈ నాసిరకం కారం విక్రయాలు కొనసాగుతున్నాయి.

బెల్లం... అంతా మోసం

పండగ వచ్చిందంటే చాలు ప్రతి ఇంట్లో బెల్లం ఉండాల్సిందే. నాణ్యమైన బెల్లం కిలో రూ.80 నుంచి రూ.120ల ధర పలుకుతుంది. చక్కెర కిలో రూ.40 నుంచి రూ.45లతో విక్రయిస్తున్నారు. దీంతో కొన్నిచోట్ల చక్కెరతో అచ్చులను తయారు చేసి బెల్లం రంగు పూత పూస్తున్నారు. పంచదారతో చేసిన ఈ బెల్లం అచ్చులను కిలో రూ.50 నుంచి రూ.90లతో విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు లభిస్తుందని చాలామంది దీన్నే కొనుగోలు చేస్తున్నారు. ఈ నాసిరకం బెల్లాన్ని గ్లాసు నీటిలో వేస్తే రంగు పోయి పంచదార ముద్దగా మారుతుంది. చక్కెర కృత్రిమ రంగులతో తయారుచేసిన దీన్ని తినడం వల్ల కేన్సర్ భారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాకు రెండు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు

ప్రజాశక్తి- కుప్పం: చిత్తూరు జిల్లాలో రెండు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల సీఎం చంద్రబాబు ఎక్స్‌లో సంతోషం వ్యక్తం చేశారు. ఏపీలో 4 కేంద్రీయ విశ్వవిద్యాల ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇందులో చిత్తూరు జిల్లా మంగసముద్రం, కుప్పం మండలం బైరుగానిపల్లి వద్ద కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి.

కేంద్రీయ విద్యాలయాలు మంజూరు పట్ల హర్షం

చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా ఏర్పడి 115 సంవత్సరాలు పూర్తికావస్తున్నదని, ఇప్పటివరకు చెప్పుకోదగిన విద్యాసంస్థలు లేవని చిత్తూరుకు ప్రస్తుతం రెండు కేంద్రీయ విద్యాసంస్థలు మంజూరు చేయడం విద్యాపరంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి.రమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం.సోమశేఖర్ నాయుడు, ఎన్.మణిగండన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. చిత్తూరు జిల్లాలో రెండు కేంద్ర విశ్వవిద్యాలయాలు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఎమ్మెల్యే గురజాల నివాసం వద్ద కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. కేంద్ర విశ్వవిద్యాలయం మంజూరు కావడంతో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

విశ్వవిద్యాలయాలు మంజూరుపై సంబరాలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే, టిడిపి నాయకులు

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాలసముద్రం మండలం, వనదుర్గాపురం గ్రామంలో ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ నిధులు రూ.12 లక్షలు, రూ.9 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, సీనియర్ టిడిపి మహిళా నేత ఇందిరమ్మ, నాయకులు తాలూరు శివ, శేఖర్‌రాజు, శ్రీనురాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

ఇళ్లలోకి వర్షపు నీరు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు నగరంలోని గంగినేని చెరువుకు ఇటీవల వర్షాల వలన భారీగా నీరు చేయడంతో మొరవపోతోంది. మొరవ పోయే కాలువగుండా ఉన్న మహావీర్ బ్రిడ్జి కింద ఉన్న కొద్దిపాటి కాలువను కూడా టెలిఫోన్ కేబుల్స్‌తో నింపేయడంతో మొరవ గుండా పారే నీరు ఏటా బాబూ బాలభవన్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, టెలిఫోన్ క్వార్టర్స్, రుక్మిణి కృష్ణస్వామి స్కూల్, విజయం జూనియర్ కాలేజీ, వివేకానంద డిగ్రీ కాలేజీలతోపాటు ఇళ్లలోకి చేరుతున్నారు. ఇంకా వర్షాలు బాగా కురిసి మొరవ గుండా నీరు ఎక్కువగా పారితే పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతుందని, కనుక వెంటనే అధికారులు స్పందించి కాలువలోని అడ్డంకులు తొలగించి మొరవనీరు పారేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు

పోలీసు మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈ ఏడాది ఏప్రిల్ 29వ తేదీ చిత్తూరు యూనిట్‌లో హోం గార్డుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన సురేంద్ర బాబు భార్య ఆర్తికి కారుణ నియామకం కింద జిల్లా ఎస్పీ తుషార్ డూడి బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. అలాగే గతేది డిసెంబర్‌లో ఆనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు దామోదర నాయుడు కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ నుండీ రూ.3,50,000లు మృతుడి ఇద్దరి పిల్లలకు సమానంగా ఫిక్స్ డిపాజిట్‌లో జమచేసి సంబంధిత పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పిల్లల బాగోగులను అడిగి తెలుసుకొని, ఏదైనా అవసరం వచ్చినప్పుడు తనను సంప్రదించవచ్చునని తెలిపారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారిని ప్రోత్సహించారు. అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు పాల్గొన్నారు.

తాగునీటి కుళాయి తొలగించడం దారుణం

తహశీల్దార్ కార్యాలయం ఎదుట కెవిపిఎస్ ధర్నా

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం): దళితులక తాగునీరు అందిస్తున్న నీటి కుళాయిని జెసిబిలతో తొలగించడం వివక్ష కాదా అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం గంగవరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్, గౌరవాధ్యక్షులు ఓబుల్ రాజు మాట్లాడుతూ గంగవరం మండలం కల్లుపల్లి రెవెన్యూలోని బూడిదపల్లి గ్రామంలో అధికారులే దళిత మహిళ మునెమ్మ రేకులషెడ్డును, తాగునీటి కుళాయిని అక్రమంగా జెసిబిలతో ధ్వంసం చేసి తీరు చూస్తుంటే మునెమ్మ కుటుంబంపై వివక్ష ఏ స్థాయిలో ఉన్నదో అర్థమవుతోందన్నారు. రేకుల షెడ్డును ధ్వంసం చేసి ఆ కుటుంబం తాగునీరు సౌకర్యం లేకుండా పైపులను ధ్వంసం చేయమని తహశీల్దార్‌కి జిల్లా కలెక్టర్ ఆదేశించినా కలెక్టర్ భేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రేకుల షెడ్డును ధ్వంసం చేసి ఉంటే కలెక్టర్ పంపిన ఉత్తర్వుల కాపీని పత్రికా విలేకరులకు చూపాలని లేనిపక్షంలో మునెమ్మకు జరిగిన ఆర్థిక నష్టాన్ని తహశీల్దార్ చెల్లించాలన్నారు. కెవిపిఎస్ నాయకులు పాదం సుబ్రహ్మణ్యం, పాకాల సుబ్రహ్మణ్యం, నరసింహులు, మునిరత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మాంసం విక్రయాలు నిషేధం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని అక్టోబర్ 2న గురువారం నగరపాలక పరిధిలో ఎలాంటి మాంసం విక్రయాలు, మాంసాకార ఆహారం విక్రయాలు చేపట్టరాదని కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నగరపాలక అధికారులు నగర పరిధిలోని మాంసం విక్రయ దుకాణదారులకు, మాంసాహార హోటళ్లకు ముందస్తుగా నోటీసులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్టీ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని ఓటివారిపల్లి ఎస్‌టి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం యాదమరి మండలం కాశిరాల పంచాయతీ గ్రామసచివాలయ పరిధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పెన్షన్‌ల పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని వెల్నెస్ సెంటర్లు, పిహెచ్‌సిలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ నిర్దేశించిన కాలం లోపు పూర్తిచేయాలన్నారు. గ్రామస్తులు తమ సమస్యలకు సంబంధించి అర్జీలకు కలెక్టర్‌కు సమర్పించారు. అనంతరం కాశిరాల గ్రామసచివాలయ పరిధిలోని వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించి వైద్యపరీక్షలకు అవసరమైన వైద్యపరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఓటివారిపల్లిలోని ఎస్టి కాలనీకి చెందిన గ్రామస్తులు తమకు ఇంటిపట్టా, తాగునీరు, సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరగా, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన వికాసం కింద తాగునీటి వసతి కల్పించాలని, వాటర్ పైప్ లైన్‌లు, మోటర్ల ఏర్పాటుకు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, అనుమతులు మంజూరు చేస్తానన్నారు. మాదిరెడ్డిపల్లి పిహెచ్‌సిని పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. పిహెచ్‌సిలో విలేజ్ సెక్రెటరీ మెరుగైన నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పిహెచ్‌సి కాంపౌండ్‌లో గల పాత భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. తహశీల్దార్ పార్థసారథి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దీపా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

బాలికలు, మహిళలకు రక్షణ కల్పించాలి: ఐద్వా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో బాలికలకు, మహిళలకు రక్షణ కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నాయకురాలు చిట్టెమ్మ డిమాండ్ చేశారు. బుధవారం చిత్తూరు ప్రశాంతి నగర్‌లో మహిళా సమావేశంలో ఐద్వా నాయకులు, చిట్టెమ్మ, షకీల మాట్లాడుతూ రోజురోజుకు బాలికలు, మహిళ పైన అఘాయిత్యాలు జరగడం దారుణమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఎవరు తప్పు చేసినా వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పాలకులు మహిళలకు అన్ని రకాల పథకాలు సేవలు అందిస్తున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నారే తప్ప ఆచరణలో అవేమీ జరగడం లేదన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని శాఖల అధికారులు సౌకర్యాలు ఉన్నప్పటికీ ఇక్కడే ఇలా జరుగుతుంటే ఇక మారుమూల ప్రాంతాలలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంకా వెలుగులోకి రానివి ఘటనలు చాలానే ఉన్నాయని పోలీసులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేని పక్షంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు షకిల

నిందితులను కఠినంగా శిక్షించాలా: సిపిఐ

బాలిక అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘం నాయకులు కోరారు. బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్‌ను తీవ్రంగా ఖండించారు. పోలీసులు పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య కార్యదర్శి కె.విజయ గౌరీ, జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎ.జమ్మిలాబీ, నగర కార్యదర్శి బి.కుమారి పాల్గొన్నారు.

టిడిపిపై ఆరోపణలు సరికాదు : కార్జాల అరుణ

బాలిక అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు కార్జాల అరుణ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలీసులు కేసునమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారని, కోర్టులో దోషులుగా తెలితే కఠిన శిక్షణ తప్పవని అన్నారు. నేర చరిత్ర ఉన్న మహేష్ వైసిపిలో ఉండేవాడని తెలుగుదేశంలో చేరిన్నట్లు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

చిత్తూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 24, 25 డివిజన్లలోని అంబేద్కర్ నగర్, శంకరయ్య గుంట ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎంఎల్‌ఏ గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు, పారదర్శక పాలనే తమ నినాదమని అన్నారు.

కుప్పం: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో చిత్తూరు జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ అగ్రస్థానంలో నిలచినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 6375 పెన్షన్లకు గాను మొదటి రోజు 5221 పెన్షన్లను పంపిణీ చేశారు. మొదటి రోజు 97.13% పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇక 96.05శాతంతో కుప్పం రూరల్ ఐదవ స్థానంలో నిలిచింది. ఏడవ స్థానంలో శాంతిపురం, 30వ స్థానంలో గుడిపల్లి 34వ స్థానంలో రామకుప్పం మండలాలు నిలిచాయి. కుప్పం రూరల్ మండల పరిధిలో పలుచోట్ల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను టిడిపి నేతలతో కలిసి టిడిపి కుప్పం మండల అధ్యక్షులు రాజగోపాల్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రామచంద్ర, మాజీ ఎంపిటిసి విభూషణ్ పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పట్టణ పరిధిలోని పింఛనుదారులకు అన్నీ వార్డు సచివాలయ సెక్రెటరీలు ఉదయం 6 గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేశారు. మొత్తంగా 4529కు గాను 4291 మంది లబ్దిదారులకు 95 శాతంతో పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ తెలిపారు.

రామకుప్పం: మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో బుధవారం 90 శాతం లబ్ధిదారులకు మొదటి రోజే పెన్షన్లు అందజేశారు. టిడిపి రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

శాంతిపురం: మండల పరిధిలోని ఎంకేపురం, సోనియాగానిపల్లి సంతూరు దండి కుప్పం గ్రామాల్లో లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పింఛన్లు అందజేశారు. గుంజర్లపల్లి సర్పంచ్ విజయరామిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కార్వేటినగరం : మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి పంచాయతీ ఈదువారిపల్లి గ్రామంలో గత నెల సుబ్రహ్మణ్యం రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య మునిలక్ష్మికి ఎన్టీఆర్ పెన్షన్ మంజూరు చేసి బూత్ కన్వీనర్ పి.జనార్ధన్ యాదవ్, యువ నాయకుడు పి.రాజా అందించడం జరిగింది.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు లబ్ధి

ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి- కుప్పం: భారత ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్. మునిరత్నం, కుప్పం ఏఎంసీ చైర్మన్ జిఎం.రాజు పేర్కొన్నారు. కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. జిఎస్టి తగ్గించడం వలన రైతులకు అన్ని విధాలుగా ఉపయోగాలు ఉన్నాయని ప్రధానంగా ఆధునిక వ్యవసాయ పనిముట్లపై జిఎస్టి భారం తగ్గిందన్నారు. రైతులు పురుగులు మందులేని ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులతో పాటు అధిక లాభాలు వస్తాయని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల అధికారులు వారి శాఖల పరిధిలోని సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ యంత్రాల ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఏవో ఫయాజ్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మండల అధ్యక్షుడు రాజగోపాల్, జనసేన నేత నరేష్, సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు సుగుణమ్మ పాల్గొన్నారు.

చిత్తూరులో..

రైతు హరికృష్ణను అభినందించిన కలెక్టర్

చిత్తూరుఅర్బన్: ప్రముఖ కవి, అభ్యుదయ రైతు హరికృష్ణను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, కలికిరి మురళీ మోహన్ అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిఎస్టి తగ్గింపుపై జరిగిన అవగాహన కార్యక్రమం సందర్భంగా వ్యవసాయ యంత్రాలు, పరికరాల ప్రదర్శన జరిగింది. హరికృష్ణారెడ్డి పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం స్థాపించి రైతులకు పవర్ లీడర్లు, పవర్ స్ప్రేయర్లు, కిసాన్ డ్రోన్లు కొని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి కొనుగోలు చేసిన కిసాన్ డ్రోన్‌ను ప్రారంభించి కలెక్టర్, ఎమ్మెల్యేలు అభినందించారు. వ్యవసాయ రంగంలో వ్యవసాయ యంత్రాలు వాడుతూ రైతులకు కిసాన్ డ్రోన్లు అందుబాటులోకి తెచ్చి రైతులకుసేవలు చేస్తున్న హరికృష్ణ ప్రశంసించారు.

కార్వేటినగరం: సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై కార్వేటి నగరం మండలంలోని వెలుగు కార్యాలయంలో అవగాహన నిర్వహించారు. రైతులకు, వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ జీఎస్టీ వలన వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి 12 శాతం నుంచి ఐదు శాతంకి తగ్గించడం జరిగింది. దీనివలన రైతుల జీవన ప్రమాణాలు మెరుగై ఆదాయం రెట్టింపు అవ్వడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ జీఎస్టీలో భాగంగా ట్రాక్టర్లు, విడిభాగాలు డ్రోన్లు 13 శాతం వరకు పొదుపు, వ్యవసాయం అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు జీఎస్టీ 5శాతం మాత్రమే వర్తించబడుతుందని తెలియజేశారు. జీఎస్టీ నోడల్ ఆఫీసర్ కె.సురేష్ బాబు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నాగేశ్వరరాజు, మండల అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, వాసుదేవారెడ్డి, వ్యవసాయ అధికారి హేమలత, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి గీతా కుమారి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల రైతులకు వ్యవసాయ పరికరాల నుంచి ఉత్పత్తుల వరకు, పన్ను భారంలో సడలింపు వల్ల రైతులపై ఆర్థిక ఒత్తిడి తగ్గిందన్నారు.

విజయపురం: మండల కేంద్రమైన విజయపురంలో బుధవారం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో రజినీ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగంలో ఉపయోగించే వ్యవసాయ పనిముట్లకు జీఎస్టీ 12 శాతం నుండి 5శాతంనకు తగ్గించడంతో రైతలకు తక్కువ ధరలకు పనిముట్లు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ మంజు బాలాజీ, మండల పుశు వెద్యాధికారి శివకుమార్ పాల్గొన్నారు.



కుప్పంలో..

పెద్దపంజాణి: ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో సామాన్యులకు ఎంతో మేలు చేకూరిందని సింగల్ విండో అధ్యక్షులు శ్రీరాములు అన్నారు. బుధవారం శంకర్రాయలపేట సచివాలయంలో స్థానిక సర్పంచ్ హరినాథ్ అధ్యక్షతన జీఎస్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తగ్గించిన జిఎస్టి ప్రకారమే దుకాణదారులు వ్యాపారాలను నిర్వహించాలని, రైతులందరికీ జీఎస్టీ తగ్గింపు ఫలాలు అందించేందుకు అధికారులు చొరవ చూపాలని ఎంపీడీవో బాలాజీ అన్నారు. పశు వైద్య అధికారిణి సరిత, వ్యవసాయ అధికారిణి హేమలత, హౌసింగ్ ఏఈ శ్రీరామ్, ఉపాధి హామీ ఎపిఓ మురుగేష్, పంచాయతీ కార్యదర్శి హరిత పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మార్మోగాయి.

ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో

రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

చక్రస్నానం ఏర్పాట్లను తనిఖీ చేసిన టిటిడి ఈవో

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ జరగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణతో కలిసి బుధవారం పరిశీలించారు.

ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారని తెలిపారు.

చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్‌ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.

కల్యాణ కట్టలో క్షురకుల సేవలు అభినందనీయం

డిప్యూటీ ఈవో వెంకటయ్య

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు నిరంతరాయంగా కృషి చేసిన కల్యాణ కట్ట క్షురకుల సేవలు అభినందనీయమని ఆ విభాగం డిప్యూటీ ఈవో వెంకటయ్య అన్నారు. తిరుమలలోని రామ్ భగీచా-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించేందుకు 1148మంది క్షురకులు సేవలు అందించారని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో గత ఏడు రోజుల్లో 2.11 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, నాలుగో రోజున అత్యధికంగా 49,088 మంది భక్తులు తలనీలాలు సమర్పించారని తెలిపారు. ఈ ఏడాది గరుడ సేవ రోజు గత ఏడాది కన్నా పదివేల మంది పైగా భక్తులు అధికంగా తలనీలాలు సమర్పించారని తెలిపారు. నూతన యాత్రికుల వసతి సముదాయం-5లోనూ మూడు షిఫ్టుల్లో 120 క్షురకులు నిరంతరాయంగా సేవలు అందించారని తెలిపారు.

రూ.9.41 కోట్లతో అభివృద్ధి పనులు

టీటీడీ సిఈ సత్యనారాయణ

తిరుమల శ్రీవారికి ఈ ఏడాది నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ విభాగంలో రూ.9.41 కోట్లు సివిల్, ఎలక్ట్రికల్, బ్రాడ్‌కాస్టింగ్ విభాగానికి రూ.5.61 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు టీటీడీ సిఈ సత్యనారాయణ తెలిపారు. తిరుమలలోని రాంభగీచా-2లో గల మీడియా సెంటర్‌లో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ విభాగం సేవలను వివరించారు.

సిఈ మాట్లాడుతూ, శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలకు ఆరు నెలల ముందు నుండి ప్రణాళికాబద్ధంగా సివిల్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కాటేజీలు, విశ్రాంతి సముదాయాలకు మరమ్మతులు చేసి అందుబాటులో ఉంచామని తెలిపారు. నాలుగు మాడవీధుల్లో భజన మండపాలు, పుష్కరిణికి మరమ్మతులు, గ్యాలరీల ఏర్పాటు, క్యూలైన్లు, తిరుమల రెండు ఘాట్ మరమత్తులు చేసినట్లు వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం తిరుమల, తిరుపతిలో పార్కింగ్ ప్రదేశాలను అభివద్ధి చేశామన్నారు.

భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు 20 ప్రాంతాలలో హెల్ప్‌డెస్కులు, పోలీస్ శాఖవారి ఆధ్వర్యంలో 12 మే ఐ హెల్ప్ యు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతరాయంగా నీరు, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు. మొదటిసారిగా డిజాస్టర్ మేనేజ్ మెంట్ కు అవసరమైన అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. గ్యాలరీలలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని, మరుగుదొడ్ల వద్ద ప్రవేశ, నిష్క్రమణ గేట్లు ఏర్పాటు చేశామన్నారు.

ఈఈ - 1 సుబ్రమణ్యం మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా తిరుమలలోని పార్కింగ్ ప్రాంతాలను అభివద్ధి చేసి, వాహనాలు నిలిపేందుకు మార్కింగ్, ఆయా ప్రాంతాలకు పేర్లు, అందుకు సంబంధించిన సైన్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. రెండు ఘాట్ రోడ్లలో మరమత్తులు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఇ చంద్రశేఖర్, టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల ఆధికారి డాక్టర్ టి.రవి, ఈఈ వాటర్ వర్క్స్ సుధాకర్ బాబు పాల్గొన్నారు.

రథోత్సవంలో చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో సింఘాల్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రొంపిచర్లలో..

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రాష్ట్రీయ పోషణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భవతులకు, బాలింతలకు చిన్నారులకు అందించే పౌష్టికాహారంపై సూచనలు, సలహాలు అందజేశారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తారని, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు.

గంగాధర నెల్లూరు: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మొత్తంగా ఆరోగ్యం ఉంటుందని పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని తూగుండ్రం పిహెచ్సిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అనూషక, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అస్మా, తూగుండ్రం పిహెచ్సి డాక్టర్లు ప్రవీణ్, మౌనిక 250 మంది గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు వైద్యపరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. 10 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికచేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, జీవరత్నం, నరసింహనాయుడు, సర్పంచ్ శ్రీ బాబు, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: మండలంలోని మోటు మల్లెల పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహోత్సవం బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పులిచెర్ల సిడిపిఓ వాణిశ్రీదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, నిర్లక్ష్యం చూపరాదని తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. సూపర్వైజర్ శిరీష, ఎంఎల్‌హెచ్‌పి సరస్వతి, ఏఎన్ఎం నిర్మల పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేత

ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి- యాదమరి: జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాల మేరకు 10 గిరిజన కుటుంబాలకు స్థానిక తహశీల్దార్ పార్థసారథి ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. బుధవారం మండల పరిధిలెపి కీనాతంపల్లి పంచాయతీ శికారికాలనీలో నెలకొన్న సమస్యలపై అక్కడి ప్రజలలో తహశీల్దార్ మాట్లాడారు. గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రణాలికలు సిద్ధం చేస్తోందని అందులో భాగంగానే ఇప్పటి వరకు వంట గ్యాస్ లేని వారికి అందజేసామని చెప్పారు. మౌలిక వసతులపై నెలకొన్న సమస్యలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయ ఏఓ వేణు, ఆర్ఐ ప్రసాద్, భారత్ గ్యాస్ నిర్వాహకులు వరదరాజులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అమర్నాథ నాయుడు, ఎస్సీ సంఘం నాయకులు మురుగేషన్, కుమార్ పాల్గొన్నారు.

చెరకు రైతులను ఆదుకోండి..

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న చెరుకు రైతులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండలంలోని చెరుకు రైతులను ఆదుకోవాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ రైతులు నగలపాటి నాగేశ్వరరావు, సోమశేఖర్ యాదవ్ ఎం.విజయ కుమార్ రెడ్డి, రవిరాజు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం టన్ను చెరుకు రైతులకు రూ.4 వేలు అందిస్తుందని, అదే తరహాలోని తమకు టన్నుకు చేరుకు మద్దతు ధర రూ.4వేలు ఇచ్చి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఎం.కొత్తూరులో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలం ఎం.కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో యువత కోసం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను వైసిపి రాష్ట్ర ఎంపిపి సంఘం అధ్యక్షుడు, ఎంపిపి మొగసాల రెడ్డప్ప పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండో బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. రామసముద్రంగ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ టాస్ వేసి ప్రారంభించారు. గ్రామీణ యువతకు క్రీడపై ఆసక్తి పెంచడానికి ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొగసాల రాజు, మొగసాల సతీష్, సర్పంచ్ రాజారెడ్డి, ఎంపిటిసి వినాయక్, లతీఫ్, ఈశ్వరయ్య, మునిరాజు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరులో బుధవారం వాలీబాల్ పోటీల కార్యక్రమాన్ని పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కల్లూరు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. చల్లా రామచంద్రరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని అన్నారు. వాలీబాల్ క్రీడాకారులు, టిడిపి నాయకులు లెక్కల ధనుంజయ నాయుడు, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మిధున రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఎంపీ వెంకట్ మిధున్ రెడ్డిని కలిసిన మండల వైసిపి నాయకులు బుధవారం తిరుపతిలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్‌రెడ్డి, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు పాల్ రాజ్ పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఒక వరమని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గత ఏడేళ్లుగా 100 డ్రీమ్స్ ఫౌండేషన్ స్థాపకులు జెట్టి సినీ హీరో మన్యం మురళీకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 డ్రీమ్స్ ఫౌండేషన్ 8వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, ఈ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నసూక్తం అనే కార్యక్రమం ద్వారా రూ.1కే 365 రోజులు 25 మందికి అన్నసూక్తం భోజనశాల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ ఇప్పటికే తమ సేవలను బంగారుపాళ్యం, చీరాల, మహబూబ్ నగర్, హుబ్లీలో తమ స్టాల్స్ ద్వారా పలువురికి భోజనాలు అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, ధరణి ప్రసాద్, మాజీ సర్పంచ్ కమల్నాథరెడ్డి, సీఐ శ్రీనివాసులు, ఎస్సై ప్రసాద్, 100 డ్రీమ్స్ కార్యనిర్వాహకులు భాష్యం లోకేష్, జ్యతి ప్రకాష్, ఉన్నం శక్తిధర్ పాల్గొన్నారు.

దోబీ ఘాట్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - రొంపిచర్ల: మండలంలోని నగిరుమడుగు వారిపల్లిలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన దోబీ ఘాట్ స్థలంలో గడ్డివాములు, పేడ దిబ్బలు, పశువుల దొడ్లు వేసుకుని దోబీ ఘాట్ స్థలాన్ని ఆక్రమించారని రజకులు రొంపిచర్ల మండలం తహశీల్దార్ అమర్నాథ్‌కి ఫిర్యాదు చేసిన విషయం విధితమే. సర్వేయర్ దోబీ ఘాట్ స్థలాన్ని కొలవడంతో గ్రామానికి చెందిన కొందరు అడ్డుకున్నందున రజక సంఘం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహశీల్దారు ఈ సమస్యపై స్పందించి వీఆర్వో, సర్వేయర్, పోలీసులు దోబీ ఘాట్ సందర్శించి రికార్డులు పరిశీలించి బుధవారం రజకులకు దోబీ ఘాట్ స్థలాన్ని అప్పగించారు. ఇందులో ఉన్న పశువుల దొడ్లు, గడ్డివాములు, పేడ దిబ్బలు తొలగించారు. రాష్ట్ర వాషర్ మెన్ ఫెడరేషన్ డైరెక్టర్ ఏ.మధుసూదన్, రాష్ట్ర నాయకులు మల్లెల నాగరాజు, మండలం నాయకులు రమణ, సిద్దయ్య, వెంకటరమణ, గోపాల్, నాగభూషణం, గుర్రప్ప, ఎస్ గుర్రప్ప, రాధా, భార్గవి, నిర్మల పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు

ప్రజాశక్తి- కార్వేటినగరం: పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించి గ్రామాలలో పరిశుభ్రంగా ఉండేటట్లు పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు అన్నారు. కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం డోర్ టు డోర్ చెత్త సేకరణ (ఐవిఆర్ఎస్) పారిశుధ్య నిర్వహణపై ఎంపిడిఓ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మాట్లాడుతూ ఎక్కడ చెత్త కనపడకూడదని అధికారులను ఆదేశించారు. గ్రామమంతా శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పంచాయతీలో పేడ దిబ్బలు గ్రామానికి దూరంగా ఉండేలా కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. డిపిఓ సుధాకర్ రావు మాట్లాడుతూ కార్యదర్శులు తరచు గ్రామాలలో పర్యవేక్షించాలన్నారు. ఎంపీడీవో టీ.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రక్తదాతలు నిజమైన ప్రాణరక్షకులు : ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భగా బుధవారం సీఎంసీ ఆసుపత్రి చిత్తూరు క్యాంపస్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగి మొదటి గంటలోనే ప్రాణాలు రక్షించగల సమయాన్ని గోల్డెన్ అవర్ అని పిలుస్తారని, ఆ సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నామని తెలిపారు. అరుదైన బ్లడ్‌గ్రూప్ కలిగిన దాతలు సమాజానికి నిజమైన ప్రాణరక్షకులని అభినందించారు. క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్న వారిని ప్రత్యేకంగా సత్కరించడం ద్వారా మరింతమంది ముందుకు వస్తారని తెలిపారు. సిఎంసి ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ జకారియా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అలెక్స్, రక్తశాస్త్రం హెడ్ డాక్టర్ డాలి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ నిర్మల మార్గరెట్, చిత్తూరు వెస్ట్‌సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

శ్రీ ఆరిమాని గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండలంలోని వి.వి.పురం గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీఆరిమాని గంగమ్మ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర చీఫ్‌విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వియం.థామస అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. పూజారులు ఎమ్మెల్యేని ఆహ్వానం పలికారు. అమ్మవారిని ఎనిమిదవ రోజు శ్రీ లలితా దేవిగా అలంకరించి దర్శనభాగ్యం కల్పించి ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గంధం జయశంకర్ నాయుడు, ఆలయ ఈవో వెంకట రాయల్, సిద్దయ్య శెట్టి, జలంధర్ నాయుడు, హిమాచలపతి రెడ్డి, వెంకటరమణ, మునిరెడ్డి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: వేపంజేరి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం రథోత్సవం నిర్వహించారు. రథంపై అధిరోహించిన నారాయణుడు పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ కెఎస్.వాసు, అమృతవల్లి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి అశ్వ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.

కార్వేటినగరం : మండలంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మహిషాసుర మర్దిని అలంకరణలో బంగారమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు కె.ప్రసాద్ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

రామకుప్పం: శరవన్నవరాత్రుల సందర్భంగా పదవరోజు బుధవారం మండల కేంద్రం, ఆనిగనూరు గ్రామంలో లలితా దేవి అలంకారంతో కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. పంచామృత అభిషేకాలు, దీపారాధన, వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కంభాలదేవులపల్లిలోని సప్త మాత్రకలా చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ

ప్రజాశక్తి- ఐరాల

చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి బుధవారం కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు నమోదు, వివిధ రకాల ఆరోగ్య సేవలపై రికార్డుల పరిశీలించారు. అలాగే స్కానింగ్ పరికరాల నిర్వహణ, ప్రస్తుతం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై ఆరా తీశారు. డిఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ గ్రామప్రజలకు రక్తపోటు, మధుమేహం, కేన్సర్ స్కీనింగ్, తల్లీ బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిషోర బాలిక ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, సికిల్ సేల్ అనీమియా స్క్రీనింగ్, ఆయుష్ సేవలు, టీకాల కార్యక్రమం, మానసిక వైద్యసేవలపై పరీక్షల తీరు, ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు గురించి వివరించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు.

వృద్ధులను ఆదరించాలి

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వయావృద్ధులను ఆదరించాలని సిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి శిరీష అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వైద్యశాలలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులకు ప్రత్యేకంగా వైద్య సదుపాయాలు అందిస్తున్నామని కీళ్ల నొప్పులు, బిపి, షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు చేసుకుని తగిన మందులు వాడితే ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు శాలిని, చంద్రమోహన్, జస్వంత్ రాయల్, కౌన్సిలర్ బాబు, ప్రధాన ఆరోగ్య కార్యకర్త సుమతి పాల్గొన్నారు.

పలమనేరు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారంఅంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో150 మంది వయోవృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. వయోవృద్ధులకు బిపి, షుగర్, మోకాలు నొప్పులు, కేన్సర్, ఈఎన్‌టి సమస్యలు, నిద్ర సమస్యలు, కీళ్ల నొప్పుల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వయోవృద్ధులకు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

పలమనేరులో..

క్రైం న్యూస్

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - కుప్పం

కుప్పం మున్సిపాలిటీ తంబిగానిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎస్పీడీసీఎల్ గెస్ట్‌హౌస్‌లో సీలింగ్ పిఓపి పని చేస్తూ విద్యుత్ షాక్‌తో అజ్గర్ అలీ (34) మృతి చెందాడు. సబ్ స్టేషన్ లోపల ఇటీవల గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టారు. గెస్ట్ హౌస్ భవనంకు సంబంధించి పిఓపి పనులు పూర్తి చేసుకుని సామాన్లు తీసుకెళ్లే సమయంలో ఓ కంబి విద్యుత్ వైర్‌కు తగలడంతో అజ్గర్ అలీ మృతి చెందాడు. మృతుడు కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌లో నివాసం ఉంటూ కుప్పం ప్రాంతంలో పిఓపి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఈ ఘటనపై కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- విజయపురం: బస్సు ఢీకొని రాజయ్య(80) మృతి ఈ సంఘటన బుధవారం మండలంలోని పన్నూరు సబ్ స్టేషన్ - తిరుత్తణి మార్గమధ్యంలో ఆమగుంట రోడ్డు వద్ద జరిగింది. పోలీసు కథనం మేరకు వివరాలు... నాగలాపురం నుండి తిరుత్తణి వైపుగా వెళ్లుతున్న భారతి బస్సు ఆమగుంట వద్ద బస్సుకోసం నిలబడి ఉన్న వృద్ధుడిపై ఎక్కిడంతో వృద్ధుడు నుజ్జునుజ్జు అయ్యాడు. తలకు దెబ్బ తగలడంతో 108 వాహనం ద్వారా తిరుపతి రయాస్పత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యమంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేష్ బాబు తెలిపారు.

కూల్‌డ్రింక్ అని విషద్రావణం తాగి బాలిక మృతి

ప్రజాశక్తి- పుంగనూరు: కూల్ డ్రింక్ అనుకొని విష ద్రావణం తాగి బాలిక మృతి చ్చందిు ఞంఘటు బుధీూం పుంగుూూ్ఠో చోటు చఞుకుంది. దీళలీఞులు త్వలిహిూ్ఞాకు విజుూాలు ఞ్దా ఉన్నాు. పుంగుూాూ ఞింగూ్ గుంట ఞమీపర్ఠోని డంపింగ్ జ్ఞూ్ఠో బుధీూం ఈ ఘటూ జరిగింది. చ్చతఖ్ఠో దొరిక్చూ ఞ్దాజుఞాన్ని చూసి కూల్ డ్రింక్ అనుకుని సుబ్రహ్మణ్యం కుమారుడు సుభాష్ (6), జయశ్రీ (3) తాగారు. వెంటనే కడుపులో మంట పుట్టడంతో తల్లిదండ్రులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ బాలిక అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలునికి చికిత్స చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆసుపత్రిలో మృతిచెందిన జయశ్రీ

PALAMANER MUNICIPALITY

'e'- Procurement Tender Notice
Roc. No. 822/2025/E1, dated:1-10-2025
Tender Notice Nit No: 69 and 70 Rs. 46.00 Lakhs

1. No. of works	:02 No(15th FC Grant)
2. T.S. Amount / E.C.V. Amount	:46 Lakhs
3. Bid document downloading Start date	:3-10-2025 at 10.30 AM
4. Bid document down loading End date	:10-10-2025 at 3.00 PM
5. Bid document Submission Closing date	:10-10-2025 at 3.30 PM
6. Price Bid Opening Date	:10-10-2025 at 3.31 PM
7. Name & Address of the Concerned Officer	:Commissioner, Palamaner Municipality Palamaner-517408.

Further details can be seen @ 'e'-procurement Market place at https://tender.apeprocurement.gov.in from 3.10.2025 at 10.30 AM

Commissioner
Palamaner Municipality